

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నిజామాబాద్ కామారెడ్డి

బుధవారం 26 మార్చి 2025 6 పేజీలు




# మున్సిపాలిటీగా బిచ్కుంద





## - హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు
## - ఎన్నో ఏళ్ల కల కాంగ్రెస్ హయాంలో పూర్తి..

**సూర్య బిచ్కుంద**

జుక్కల్ నియోజకవర్గం లోని బిచ్కుంద మండల కేంద్రాన్ని సోమవారం రోజు అసెంబ్లీలో మంత్రి శ్రీధర్ బాబు మున్సిపాలిటీగా ప్రకటించారు. 20.22.2023లో గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వానికి బిచ్కుంద పిట్లం మండలాలను మునిసిపాలిటీలుగా ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు పంపారు. ప్రత్యేక బృందాలను మండలాల పరిశీలనకు పంపి మునిసిపాలిటీల ఏర్పాటుకు అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం అడుగులు వేసింది. మునిసిపాలిటీ ఏర్పాటు అవుతుంది అన్న తరుణంలో ఎన్నికల షెడ్యూల్ రావడంతో మున్సిపాలిటీ ఏర్పాటు ప్రతిపాదనలతోనే ఆగిపోయింది. ఆ తర్వాత ఎమ్మెల్యేగా ఎన్నికైన తోట లక్ష్మి కాంతారావు ప్రత్యేక దృష్టి సారించడం వల్ల గ్రామపంచాయతీల నుండి మున్సిపాలిటీలుగా ఏర్పడితే (మిగతా 2లో)

# ధాన్యం కొనుగోళ్ళకు ఏర్పాట్లు పూర్తి

## - జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం నందు బుధవారం రోజున సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ రబీ సీజన్ లో ధాన్యం సేకరణకు 446 కేంద్రాలను ఏర్పాటు చేశామని అధికారులు కొనుగోలు కేంద్రాల పట్ల ప్రత్యేక దృష్టి పెట్టాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. రానున్న యాసంగి సీజన్ లో 26 వేల ఎకరాల వరి పంట సాగు చేసినందున సుమారుగా 6.20 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందన్నారు. కొనుగోలు కేంద్రాలకు 5.63టన్నుల ధాన్యం రానున్నదని అంచనా వేశారు. అలాగే ప్రభుత్వ అధికారులు పూర్తి సమన్వయంతో పని చేస్తూ కొనుగోలు ప్రక్రియను విజయవంతం చేయాలనీ అయన కోరారు. ధాన్యం వచ్చిన ప్రాంతాలలో వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని సూచనలు చేశారు. అదే విధంగా అకాల వర్షాలను దృష్టి లో ఉంచుకొని కేంద్రాలలో తగినన్ని టార్పాలిన్ లను ఏర్పాటు చేయాలనీ మార్కెటింగ్ శాఖ వారికి సూచించారు. ప్రతి కేంద్రం లో రైతులకు త్రాగునీరు, ఓఆర్ ఎస్ ప్యాకేట్స్, ఎండా తీవ్రతకు తగిన టెంట్లు ఏర్పాట్లు చేసుకోవాలని సరిపడా తేమ యంత్రాలు, ప్యాడి క్లినర్స్ అందజేయాలని కోరారు. జిల్లాకు కేటాయించిన ప్యాడి క్లినర్స్ ను సద్వినియోగం చేసుకోవాలని అలాగే గోనె సంచులు అందుబాటులో ఉంచాలని అన్నారు. రైతుల నుండి సేకరించిన ధాన్యానికి క్వింటాలు కు కనీస మద్దతు ధర గ్రేడ్-ఏ రకానికి గాను రూ.2,320/-, కామన్ రకానికి రూ. 2,300/- మరియు సన్న రకం వడ్లకు చెల్లించాల్సిన 500/- బోనస్ కొరకు రైతులు తమ ధాన్యం వివరములను (మిగతా 2లో)



### మహిళా సంఘాలకు విరివిగా
# ధాన్యం కొనుగోలు కేంద్రాల కేటాయింపు

## - సమర్థవంతంగా నిర్వహిస్తూ ఆర్థిక పరిపుష్టి సాధించాలి
## - ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి హితవు
## - అన్ని విధాలుగా తోడ్పాటును అందిస్తాం: కలెక్టర్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

యాసంగి సీజన్ ధాన్యం సేకరణ ప్రక్రియలో భాగంగా మహిళా స్వయం సహాయక సంఘాలకు విరివిగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను కేటాయించాలని నిర్ణయించామని మాజీ మంత్రి, సీనియర్ శాసన సభ్యులు పి.సుదర్శన్ రెడ్డి వెల్లడించారు. జిల్లాలో 670 కొనుగోలు కేంద్రాలకు గాను, వాటిలో మహిళా సంఘాలకు కనీసం 200 పైచిలుకు కేంద్రాలను కేటాయించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్‌లో మంగళవారం మహిళా సంఘాల ప్రతినిధులకు ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ (మిగతా 2లో)



# మున్సిపాలిటీగా బిచ్కుంద

(మొదటి పేజీ తరువాయి)

మండలం అభివృద్ధి చెందుతుందని ప్రత్యేక నిధులు కూడా వస్తాయని, ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం బిచ్కుంద మండల కేంద్రాన్ని మున్సిపాలిటీగా ఏర్పాటు చెయ్యాలని మరల ప్రతిపాదనలు పంపడం వల్ల బిచ్కుంద, గోపన్ పల్లి, దౌల్తాపూర్, కందర్పల్లి గ్రామాల పంచాయతీ లను కలిపి మునిసిపాలిటీగా ఏర్పాటు చేయాలని సోమవారం నాడు అధికారికంగా మంత్రి శ్రీధర్ బాబు అసెంబ్లీలో బిచ్కుందాను మునిసిపాలిటీగా ప్రకటన చేశారు.

**- అసెంబ్లీ వేదికగా బిచ్కుందను మున్సిపాలిటీగా ప్రకటించిన మంత్రి శ్రీధర్ బాబు**

రాష్ట్రంలో కొత్తగా ఆరు మున్సిపాలిటీలను చేస్తున్నట్లు సోమవారం మంత్రి శ్రీధర్ బాబు అసెంబ్లీలో ప్రకటించారు.అందులో జుక్కల్ నియోజకవర్గంలోని బిచ్కుంద మండల కేంద్రాన్ని కూడా మున్సిపాలిటీగా చేస్తున్నట్లు ప్రకటించడం పట్ల జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు హర్షం వ్యక్తం చేస్తూ,తెలంగాణ రాష్ట్రంలో మున్సిపాలిటీ లేని ఏకైక నియోజకవర్గం జుక్కల్ నియోజకవర్గం అని చెప్పారు.నియోజకవర్గంలో మొట్ట మొదటిగా బిచ్కుందను మున్సిపాలిటీ చేస్తూ. జుక్కల్ నియోజకవర్గ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.. బిచ్కుంద మండల కేంద్రాన్ని మున్సిపాలిటీగా ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేయడం పట్ల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం రాత్రి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి,అనంతరం టపాకాయలు కాల్చి స్వీట్లు పంచారు. కాంగ్రెస్



పార్టీ సీనియర్ నాయకులు మల్లికార్జునప్ప శెట్కార్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న బిచ్కుందను మున్సిపాలిటీగా మార్చినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి స్థానిక ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, బిచ్కుంద ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లికార్జునప్ప శెట్కార్,మండల పార్టీ అధ్యక్షుడు ధర్పల్లి గంగాధర్,బిచ్కుంద టౌన్ అధ్యక్షులు సాహిల్ శెట్కార్,శాఖపూర్ తుకారాం,చిన్నాట్ సోఫాన్, తక్కడపల్లి హనుమంతరావు పటేల్, నౌషా నాయక్,ఖలీల్, పాషా సెట్,బిచ్కుంద గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

# మహిళా సంఘాలకు విరివిగా ధాన్యం కొనుగోలు కేంద్రాల కేటాయింపు

(మొదటి పేజీ తరువాయి)

రాజీవ్ గాంధీ హనుమంతు పాల్గొని ధాన్యం సేకరణ, కొనుగోలు కేంద్రాల నిర్వహణపై మహిళా సంఘాలకు కీలక సూచనలు చేశారు. మహిళా సాధికారతకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎనలేని ప్రాధాన్యత ఇస్తున్నారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల విద్యార్థిని, విద్యార్థులు యూనిఫామ్ లు కుట్టే బాధ్యతలను, ఇందిరమ్మ మహిళా శక్తి క్యాంటీన్లు, ఆర్టీసీ అద్దె బస్సులు, పెట్రోల్ బ్యాంకులు, సోలార్ విద్యుత్ ఉత్పత్తి యూనిట్లు వంటి సుమారు 14 రకాల పనులను ప్రభుత్వం మహిళలకు కేటాయిస్తూ, వారి అభ్యున్నతికి ఇతోధికంగా కృషి చేస్తోందని అన్నారు. ప్రభుత్వ అభిమతానికి అనుగుణంగానే ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ ద్వారా జిల్లాలోని మహిళా సంఘాలు మరింత ఆర్థిక ప్రగతిని సాధించాలనే ఆకాంక్షతో సాధ్యమైనంత మేరకు ఎక్కువ సంఖ్యలో కేంద్రాలను కేటాయించాలని నిర్ణయించామని తెలిపారు. గత సీజన్ లో ఐకెపి మహిళా సంఘాల ద్వారా జిల్లాలో కేవలం 50 కేంద్రాలు మాత్రమే నిర్వహించబడ్డాయని, ప్రస్తుత సీజన్ లో ఇప్పటికే 110 కేంద్రాల నిర్వహణ కోసం ఎస్.హెచ్.జి గ్రూపులను గుర్తించడం జరిగిందని వివరించారు. వీటి సంఖ్యను కనీసం 200 పైబడి పెంచాలని, తద్వారా మహిళా సంఘాలు కొనుగోలు కేంద్రాల నిర్వహణ ద్వారా కమీషన్ రూపేణా సుమారు 5 కోట్ల రూపాయల వరకు లాభాలు ఆర్జించగలుగుతారని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆశాభావం వెలిబుచ్చారు. కొత్తగా కొనుగోలు కేంద్రాలు కేటాయించబడిన మహిళా సంఘాల ప్రతినిధులకు ధాన్యం సేకరణ, కేంద్రాల నిర్వహణపై సహకార సంఘాల బాధ్యులు, సంబంధిత అధికారులు అవగాహన కల్పించాలని సూచించారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిర్వహించే మహిళా సంఘాలకు ప్రభుత్వపరంగా అన్ని విధాలుగా మద్దతు అందిస్తామని భరోసా కల్పించారు. ముఖ్యంగా ధాన్యం రవాణాకు సంబంధించిన లారీల విషయంలో, అలాగే హమాలీల కొరత తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లాలో మహిళా సంఘాల ద్వారా 110 ధాన్యం కొనుగోలు కేంద్రాలు నిర్వహించాలని నిర్ణయించామన్నారు. ఇంకనూ జిల్లాలో ఆసక్తి కలిగిన మహిళా సంఘాలు కేంద్రాల నిర్వహణకు ముందుకు వస్తే, వారి అర్హతను పరిశీలించి నిర్వహణ బాధ్యతలు కేటాయిస్తామని కలెక్టర్ సూచించారు. కేంద్రాల నిర్వహణ తీరు గురించి స్పష్టమైన అవగాహనను ఏర్పర్చుకోవాలని, లావాదేవీల నిర్వహణను సక్రమంగా నిర్వర్తించాలని హితవు పలికారు. ధాన్యం సాధారణ రకానికి క్వింటాలుకు రూ. 2300, ఏ గ్రేడ్ ధాన్యానికి రూ. 2320 రూపాయలను ప్రభుత్వం అందజేస్తుందని, దీనితో పాటు సన్న ధాన్యానికి బోనస్ రూపంలో అదనంగా క్వింటాలుకు 500 రూపాయల చొప్పున ప్రభుత్వం రైతులకు వారి బ్యాంకు ఖాతాలలో జమ చేస్తుందని అన్నారు. ఇలా పెద్ద మొత్తంలో ఆర్థిక పరమైన లావాదేవీలతో ధాన్యం సేకరణ ప్రక్రియ ముడిపడి ఉన్నందున ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా రికార్డుల నిర్వహణను సక్రమంగా నిర్వహించేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డీసీసీబీ చైర్మన్ రమేష్ రెడ్డి, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్, సివిల్ సప్లయిస్ డీ.ఎం శ్రీకాంత్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి వాజిద్ హుస్సేన్, మెప్మా పీ.డీ రాజేందర్, డీసీఓ శ్రీనివాస్, మార్కెటింగ్ ఏ.డీ గంగవ్వ, స్వయం సహాయక మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పెట్రో కార్ బ్లూ కోర్ట్ పోలీసులను అభినందించిన జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

విధి నిర్వహణలో ఉండి తక్షణమే స్పందించి మగ శిశువును సంరక్షించిన పెట్రో కార్ మరియు బ్లూ కోర్ట్ పోలీస్ సిబ్బందిని మంగళవారం రోజున అభినందించిన జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, తేది 24-03-2025 నాటి రోజున కామారెడ్డి పట్టణంలో గల వీక్లీ మార్కెట్ సమీపములో, అందాజ మధ్యాహ్నం 12:30 గం.ల సమయములో కొందరు వ్యక్తులు ఏదో విషయమై గొడవ పడుతున్నారని సమాచారం రాగా, పట్టణ పోలీస్ స్టేషన్లో పెట్రో కార్ లో డ్యూటీ చేస్తున్న ఏఎస్ఐ రంగారావు, పిసి వెంకటేష్ మరియు సిబ్బంది వెంటనే అట్టి ప్రాంతానికి వెళ్లి విచారణ చేయగా, వారిలో ఒకరికి పుట్టిన మగ శిశువు వేరే వారికి అమ్మగా వచ్చిన డబ్బుల విషయంలో గొడవ జరుగుతుందని తెలుసుకొని, వెంటనే ఇట్టి విషయాన్ని పై అధికారులకు తెలియజేసి, డిసిపిఓ గారికి తెలియపరచగా, వారు వచ్చి విచారణ చేయగా విచారణలో భాగంగా క్యాసం పల్లి గ్రామానికి చెందిన పల్లపు రాజమణి, నర్సింలు అనే వారికి పుట్టిన మగ బిడ్డను తేదీ 19-03-2025 నాడు మధ్యవర్తుల అయిన పిట్ల వెంకటి, రాములు సమక్షంలో 55 వేల రూపాయలకు సిరికొండ మండలం లోని ఒక గ్రామానికి చెందిన భార్యాభర్తలకు అమ్మినారని తెలుసుకొని,



వెంటనే ఇట్టి విషయంలో కామారెడ్డి పోలీస్ స్టేషన్ వారు విచారణ చేసి పుట్టిన బాబు ను అక్రమంగా కొనుగోలు చేసిన వారి వద్ద నుండి స్వాధీనం చేసుకొని, డిసిపిఓ గారికి తదుపరి చర్యలు నిమిత్తమై అప్పగించడం జరిగింది. అంతేగాక చిన్న బాబును అమ్మిన వారిపై, మధ్యవర్తులపై, పుట్టిన బాబు ను కొన్నవారిపై కేసు నమోదు చేయడం జరిగింది.. ఈ కేసు విషయంలో చాకచక్యంగా వ్యవహరించి, పుట్టిన బాబు ను సంరక్షించిన ఏఎస్ఐ రంగారావు, కానిస్టేబుల్ వెంకటేష్, హోం గార్డ్ బాలరాజ్ మరియు ఏ.ఆర్.పి.సి. లక్ష్మణ్ లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. పట్టణంలో మరియు జిల్లా వ్యాప్తంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పెట్రోలింగ్ పార్టీలు, బ్లూ కోర్ట్ పార్టీలు 24/7 డ్యూటీలు నిర్వహిస్తున్నారు అని తెలిపారు. ఎవరైనా చిన్న పిల్లల అమ్మడం కాని కొనడం యొక్క సమాచారాని తెలియజేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచి అట్టి వ్యక్తులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి టౌన్ ఎస్ హెచ్ ఓ చంద్రశేఖర్ రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా హనుమాన్ స్వాముల శోభయాత్ర, మహా భిక్ష

**సూర్య రెంజల్**



అంగరంగ వైభవంగా శోభాయ మానంగా హనుమాన్ స్వాముల మహా శోభాయాత్రను చేపట్టారు .రెంజల్ మండలంలోని నీలా గ్రామంలో పెద్ద హనుమాన్ ఆలయం వద్ద మంగళవారం రోజున మండలంలోని హనుమాన్ స్వాము లకు మండల మహా భిక్ష కార్యక్రమాన్ని హనుమాన్ సేవాసమితి ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేశారు. గ్రామంలోని చౌరస్తా వద్ద హిందూ వాహిని కాషాయ జెండాను ఆవిష్కరణను మల్లారం పిట్ల కృష్ణ మహారాజ్, కందకుర్తి సీతారాం త్యాగి మహారాజ్ లు చేపట్టారు.గ్రామంలోని ప్రధాన వీధుల గుండా చత్రపతి శివాజీ మహారాజ్, హనుమాన్ విగ్రహాల శోభాయాత్ర ను డీజే చప్పుళ్ల మధ్య మహిళల మంగళహారతులతో ఘనంగా శోభాయాత్రను నిర్వహించారు. ఆలయం వద్ద హనుమాన్ స్వాములకు మహా భిక్షను ఏర్పాటు చేసి ప్రసాదాలను అందజేశారు. ఈ భిక్ష కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ యోగేష్, హనుమాన్ స్వాములు నాగభూషణం, శివకుమార్ సాయినాథ్, గ్రామ పెద్దలు రాఘవేందర్, గంగాధర్, సాయిలు, గ్రామ హనుమాన్ స్వాములు, మహిళలు, భక్తులు, యువతి,యువకులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్ళకు ఏర్పాట్లు పూర్తి

(మొదటి పేజీ తరువాయి)

ట్యాబ్ లో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని 24 గంటలలో వారి బ్యాంక్ ఖాతాలలో డబ్బులు పడేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న కొనుగోలు కేంద్రాల వద్ద సమస్యలను పరిష్కరించడానికి జిల్లా కార్యాలయంలో టోల్ ఫ్రీ నంబర్ 08468-220051 ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ సమావేశం లో జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, జిల్లా పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రాజేందర్, డి సి ఎస్.ఓ మల్లిఖార్జున బాబు, జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా మార్కెటింగ్ అధికారిణి రమ్య, జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి శ్రీనివాస్ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## దోమకొండ. ఐసిడిఎస్. ప్రాజెక్ట్ ఆఫీస్ ముందు అంగన్వాడీల ధర్నా.

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



అంగన్వాడీలను నిర్వీర్యం చేసే పీఎం శ్రీ. (ప్రైమరీ స్కూల్స్) నిర్వహించవద్దని దోమకొండ ఐసిడిఎస్ ప్రాజెక్టులో 12 గ్రామాలలో అమలు చేయుటకు అధికారులు ఉత్సాహం చూపించడం సరైనది కాదని అంగన్వాడీలు డిమాండ్ చేశారు. మంగళవారం రోజున ఈ సమావేశంలో పాల్గొన్న అంగన్వాడీ యూనియన్. సిఐటియు. కామారెడ్డి జిల్లా గౌరవ అధ్యక్షులు. సురేష్ అన్న ఐసిడిఎస్. అధికారులకు విజ్ఞప్తి చేశారు. నూతన విద్యా విధానం వలన ఐసిడిఎస్ పూర్తిగా నిర్వీర్యం అయ్యే ప్రమాదం ఉందని దీనివలన. గ్రామీణ స్థాయిలోని. గర్భిణి. బాలింతల కు. మరియు. జీరో టు ఐదు సంవత్సరాల పిల్లలకు దీనివల్ల నష్టం కలుగుతాదని. అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ ఉద్యోగులకే ఎసర్లు బెట్టే ప్రమాదం ఈ సందర్భంగా సురేష్ అన్న హెచ్చరించారు. కేంద్ర. రాష్ట్ర. ప్రభుత్వాలు. నూతన విద్య విధానాన్ని అమలు చేయకుండా. ఇప్పుడున్న పాత పద్ధతిలో కొనసాగించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. అదే నియెడల అంగన్వాడి టీచర్స్ మినీ టీచర్స్ హెల్పర్స్ చేసే దశల వారి పోరాటానికి సిఐటియు. పూర్తిగా మద్దతు తెలుపుతూ వెంటడుతూ ఉంటూ దశల వారి పోరాటం చేయవలసి వస్తుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఈ సందర్భంగా సురేష్ అన్న హెచ్చరించారు.

# వణుకు పుట్టిస్తున్న చిరుత పులి

**- డప్పు, టపాకాయల శబ్దంతో పులి రాకుండా జాగ్రత్త పడుతున్న గ్రామస్తులు..**

**సూర్య- నవీపేట్:**



కమలాపూర్ గ్రామంలో సోమవారం చీమల గుట్టకు ఉపాధి హామీ పని చేస్తున్న కూలీలకు చిరుత పులి కనిపించగా భయాందోళనకు గురై పనిచేయకుండా వెనుదిరిగిన విషయం తెలిసింది. మంగళవారం సాయంత్రం చీమల గుట్ట కింద పొలం పక్కన గల గేదెలపై దాడి చేయడానికి వచ్చిన చిరుతను చూసి భార్య భర్తలు కేకలు వేయడంతో చిరుత పారిపోయినట్టు తెలిపారు. చిరుత మళ్లీ ఎక్కడ దాడి చేస్తుందో అన్న భయంతో డప్పు, టపాకాయలతో శబ్దం చేస్తూ చిరుత పులిని భయపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. రెండు రోజుల నుంచి గుట్ట పక్క నుంచి ప్రయాణం సాగించి రెండు మూడు గ్రామాలకు చెందిన ప్రజలు పులి సంచరిస్తుందన్న భయాందోళనతో ప్రయాణం సాగించేందుకు భయపడుతున్నారు. అటవీశాఖ అధికారులు అటు వైపు కన్నెత్తి చూడకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. చిరుత దాడి చేస్తేనే పట్టించుకుంటారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# జాతీయ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ

**సూర్య వేల్పూర్**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో భాగంగా వేల్పూర్ మండల కేంద్రం లోని ఎంపీడీవో ఆఫీస్ ప్రాంగణంలోని 16వ విడత సామాజిక తనిఖీ నిర్వహించారు. ఇందులో భాగంగా 2023 - 24 ఆర్థిక సంవత్సరానికి సంబం ధించి మూడు కోట్ల 50 లక్షల రూపాయలు కు సంబంధించి తనిఖీ నిర్వహిం చడం జరిగింది.ప్రతి గ్రామంలో ఉపాధి హామీ పనులు చాలా బాగున్నాయి అని రికార్డులు అన్నీ కూడా తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు.మొక్కల పెంపకం పై ప్రత్యేక దృష్టి సారించాలని అని అన్నారు. చనిపోయిన మొక్కల స్థానం లో వెంటనే కొత్త మొక్కలు నటించాలని ఆదేశించారు.కూలీలకు అకౌంట్ నంబర్ తప్పుగా ఉన్నందువల్ల ఆగిపోయిన కూలీలా డబ్బులు ని వచ్చేట్లు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సాయి గౌడ్ , విజిలెన్స్ ఆఫీసర్ నారాయణ ,ఎంపీడీవో బాలకిషన్ , ఏపీఓ అశోక్, ఎస్ఆర్పి సుశీల, బిఆర్పిలు మరియు వి యెస్ లు వివిధ




గ్రామాల పంచాయతీ సెక్రటరీ లు, మరియు ఫీల్డ్ అసిస్టెంట్లు టెక్నికల్ అసిస్టెంట్లు కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

**- అంతా బాగున్నట్టేనా - ప్రజల సందేహం తీరేనా?**

క్షేత్రస్థాయిలో అంతా సంతృప్తికరంగా ఉన్నది అన్న విషయం కేవలం పంచాయతీ సెక్రటరీలు ఫీల్డ్ అసిస్టెంట్లు ద్వారా వచ్చిన సమాచారం మేరకు ఉన్నతాధికారులు ధ్రువీకరించడం సబబు కాదనేది గ్రామాల్లోని ప్రజలు కోరుతున్నారు. సంబంధిత ఏపీవో క్షేత్రస్థాయిలోకి ఎప్పుడు కూడా రాకుండానే ఉన్న చోటు నుండే ఆదేశాలు జారీ చేసి పనులు పూర్తయినట్లుగా రికార్డులను నమోదు చేసుకోవడం పరిపాటిగా మారిందని ఆరోపిస్తున్నారు. గ్రామాల్లోని మొక్కలకు ఎండాకాలం సమీపిస్తున్న దృష్ట్యా ఇప్పటివరకు ట్యాంకర్ ద్వారా నీళ్లు పట్టే నాథుడే కరవయ్యారు. మరి సామాజిక తనిఖీ వచ్చిన ఉన్నత అధికారులు దేన్ని చూసి సంతృప్తి వ్యక్తం చేశారనేది ఇప్పటికీ ప్రజల్లో సందేహం ఉంది. కొన్ని గ్రామాలలో గతంలో ఉపాధి హామీకి వెళ్లని వారికి కూడా డబ్బులు వారి ఖాతాల్లోకి మళ్లించారనేది ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజల్లో వెల్లివెత్తిన ఆరోపణలు వాస్తవాలను బయటపెట్టే బాధ్యత ఉన్నత అధికారుల ది అయినప్పటికీని ఏదో తూతు మంత్రంగా సామా జిక తనిఖీ నిర్వహించారనేది ప్రజల సందేహం. రికార్డులను చూసి బాగున్నాయని చెప్పడం ఏంటో విడ్డూరంగా ఉందని క్షేత్రస్థా యిలో కూడా ఏపీవో పరిశీలన చేసినట్లయితే రికార్డులకే పరిమితం కాకుండా ఉపాధి హామీ పనులను కూడా పర్యవేక్షించిట్ల యితే బాగుంటుందనేది ప్రజల అభిప్రాయం. మరి ప్రజల సందేహాలను నివృత్తి చేయాల్సిన అవసరం ఉన్నతాధికారులకు ఉంటుందో లేదో వేచి చూడాలి.

## న్యాయవాది హత్యపట్ల"బార్" నిరసన
## న్యాయవాద ప్రత్యేక రక్షణ చట్టం ఏర్పాటుకు డిమాండ్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

రంగారెడ్డి బార్ అసోసియేషన్ న్యాయవాది ఎర్రబాపు హత్యను నిరసిస్తూ నిజామాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించినట్లు బార్ అధ్యక్షుడు మల్లెపూల జగన్మోహన్ గౌడ్ తెలిపారు. జిల్లాకోర్టు ప్రాంగణంలోని బార్ సమావేశపు హాల్ లో నిర్వహించిన అత్యవసర సమావేశంలో మృతుడు ఎర్రబాపు నివాళి అర్పించి,కుటుంబ సభ్యులకు సంతాప సందేశం పంపినట్లు ఆయన తెలిపారు.హత్యకు నిరసనగా న్యాయస్థానాలలో కోర్టు విధులను దూరంగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఎర్రబాపు హత్యపై సమగ్ర విచారణ జరిపి హంతకులను చట్టంముందు




దోషులుగా నిలబెట్టాలని జగన్ కోరారు.దేశ,రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదులు హంతక ముఠాలచే హత్యలకు గురికావడం ఆవేదన కలిగిస్తున్నదని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. హత్యల పరంపర ఆగాలంటే న్యాయవాదుల రక్షణ చట్టం సమగ్రంగా తయారు చేయాల్సి ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుత అసెంబ్లీ సమావేశాలలో శాసనసభ లో ప్రవేశపెట్టిన న్యాయవాదుల రక్షణ చట్టం ఆమోదించడానికి అన్ని రాజకీయ పార్టీలు అంగీకరించి చట్టరూపం దాల్చడానికి సహకరించాలని జగన్ కోరారు. ఈ ఆందోళన కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి వసంత్ రావ్ ఉపాధ్యక్షులు పెండం రాజు దొంపల్ సురేష్ కార్యదర్శి ఏ దీపక్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రాజేందర్ న్యాయవాదులు విఘ్నేష్ పడేగేల వెంకటేశ్వర్ బిట్లా రవి పిల్లి శ్రీకాంత్ ప్రీమ్ కుమార్ సీనియర్ జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు

## తెలంగాణ ముదిరాజ్ ప్రభుత్వ ఉద్యోగుల క్యాలెండర్ ఆవిష్కరణ

**సూర్య,లింగంపేట్**



లింగంపేట మండల కేంద్రంలోని పెద్దమ్మ ఆలయంలో మంగళవారం తెలంగాణ ముదిరాజ్ మహాసభ క్యాలెండర్ ను మండల అధ్యక్షుడు సాయికుమార్,శబరి ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు దురిశెట్టి అశోక్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా డాక్టరేట్ పట్టభద్రులు డాక్టర్ రాజారాం బాలరాజు మాట్లాడుతూ గతంలో వై ఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో ముదిరాజులను బీసీ ఏ లో చేర్చినట్లె చేర్చి సర్టిఫికెట్ కూడా జారి చేసి తిరిగి బిసి డి లోనే ఉంచారని ఆరోపించారు.జనాభాలో 50 శాతం కంటే ఎక్కువ ఉన్న మనం ఇకనైనా ముదిరాజ్ జాతి ఒక్కటై ముందుకు కదలవలిసిన అవసరం ఎంతైనా ఉన్నదన్నారు.పల్లె పల్లె న ఉన్న ముదిరాజ్ లు యువత,యూత్ అసోసియేషన్ గా ఏర్పడి పట్ట భద్రులంతా ఏకమై ఊరూరా జాతిని ఏకం చేస్తూ బిసి ఏ లోకి చేర్చే వరకు పోరాటం చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అనిల్ కుమార్,ఆరోగ్యశ్రీ అనిల్,చౌడం రవి,మనోజ్ కుమార్,కిషన్,తలారి సాయిలు,కృష్ణ అంజయ్య, ఉన్నారు.

## ఆశ వర్కర్ల ధర్నా

**సూర్య - మోపాల్**



ప్రభుత్వం గత కొన్ని సంవత్సరాల నుండి ఆశ వర్కర్స్ తో తక్కువ వేతనంతో పనిచేపిస్తూన్నారని మోపాల్ మండల ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు.అనంతరం ఆశ వర్కర్స్ ప్రసిడెంట్ లక్ష్మి మాట్లాడుతూ చాలిచాలని జీతలతో కొన్ని సంవత్సరాల నుండి పని చేస్తున్నామని, ఇప్పటికైన ప్రభుత్వం వెంటనే మాకు జీతాలు పెంచి మమ్ములను ఆదు కోవాలని డిమాండ్ చేశారు.అనంతరం ఎం ఆర్ ఓ. గారికి వినతి పత్రం ఇచ్చారు.

## డిగ్రీ సెమిస్టర్ పరీక్ష ఫీజు చెల్లింపునకు షెడ్యూల్

**సూర్య - మోపాల్**

నిజామాబాద్ గిరిరాజ్ ప్రభుత్వ కళాశాలలో డిగ్రీ 2,4,6,వ సెమిస్టర్లతో పాటు 1,6,వ సెమిస్టర్ల (బ్యాక్ లాగ్) పరీక్షలకు సంబంధించిన ఫీజు చెల్లింపునకు షెడ్యూల్ విడుదలయిందని ప్రిన్సపాల్ రామ్మోహన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఫీజు చెల్లించేందుకు ఈ నెల 31వరకు గడువుందని. రూ. 100 అపరాధ రుసుముతో ఏప్రిల్ 4వరకు రూ. 500ఫైన్ తో 6 వరకు. రూ.1000 అపరాధ రుసుంతో ఏప్రిల్ 7వరకు అవకాశం ఉందని వివరించారు. ఆన్ లైన్ లో మాత్రమే ఫీజు చెల్లించాలని సూసించారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే సురేందర్ జన్మదిన వేడుకలు

**సూర్య,లింగంపేట్**



ఎల్లారెడ్డి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే సురేందర్ జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ నాయకులు లింగంపేట్ మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం ముందర కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దివిటి రమేష్ మాట్లాడుతూ మనసున్న మారాజు మాజీ ఎమ్మెల్యే సురేందర్ అన్నారు.ఆయన జన్మదిన వేడుకలను కార్యకర్తలం జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు.అనంతరం ఒకరికొకరు కేకులు తినిపించుకున్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## త్రాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలి
### - డిఎల్పిఓ నాగరాజు

**సూర్య రెంజల్**



వేసవికాలం సమీపించిన సందర్భంలో గ్రామాలలో త్రాగునీటి ఇత్తడి లేకుండా చర్యలు చేపట్టాలని డీఎల్పీవో నాగరాజు సూచించారు. మంగళవారం రెంజల్ మండలంలోని కందకుర్తి, నీలా, సాటాపూర్, పేపర్ మిల్, గ్రామాలలో ఆయన పర్యటన చేపట్టారు. వేసవికాలంలో త్రాగునీటి ఎద్దడి లేకుండా ఎప్పటికప్పుడు చర్యలను చేపట్టాలని పంచాయతీ కార్యదర్శులకు సూచిం చారు. గ్రామపంచాయతీ కి సంబంధించిన టాక్స్ లను పూర్తిస్థాయిలో వసూలు చేయాలని, పలు అభివృద్ధి పనులు చేపట్టేందుకు నిధులను సమకూర్చుకోవాలన్నారు. ఆయన వెంట ఎంపీఓ రఫీ అహ్మద్, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది ఉన్నారు.

## డిగ్రీ కళాశాలలో ఎయిడ్స్ పై అవగాహన సదస్సు

**సూర్య బిచ్కుంద**



కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ లో తెలంగాణ యూనివర్సిటీ ఆదేశాల మేరకు ప్రిన్సిపాల్ K. అశోక్ అధ్యక్షతన ఎన్ఎస్ఎస్ యూనిట్ ఒకటి మరియు రెండు ప్రోగ్రాం ఆఫీసర్స్ అవగాహన సదస్సును ఈరోజు నిర్వహించారు. కార్యక్రమంలో తెలంగాణ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఎయిడ్స్ అంటువ్యాధి కాదని, మన రాష్ట్రంలో సుమారు 1,50,000 మంది ఎయిడ్స్ వ్యాధి బారిన పడ్డారని, ఎక్కువగా 15 నుండి 25 సంవత్సరాల వయసుగల వారు ఉన్నారని అన్నారు. అనంతరం రిసోర్స్ పర్సన్ డాక్టర్ ప్రసన్న రాణి మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి పై అవగాహనన కల్పించి, గ్రామాలలో చైతన్య పరచాలని వాలంటీర్స్ ని సూచించారు. ఉపన్యాస,వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆఫీసర్లు డాక్టర్ జి. వెంకటేశం, సంజీవరెడ్డి, ఐక్యుఏసి కోఆర్డినేటర్ డాక్టర్ జి రమేష్ బాబు, అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏరియా ఆసుపత్రిలో స్వచ్ఛభారత్

**సూర్య- బాన్సువాడ.**



బాన్సువాడ పట్టణంలోని ఏరియా ఆస్పత్రిలో మంగళవారం సూపరిటె ండెంట్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి ఆవరణలో మొక్కలు నాటారు. అంతకు ముందు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమృత, జ్యోతి, నవ్య, సిబ్బంది చంద్రశేఖర్, మహేష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ తైబజార్ వేలం రూ. 67.79 లక్షలు

**సూర్య- బాన్సువాడ**



బాన్సువాడ మున్సిపల్ తైబజార్ వేలం మంగళవారం మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు ఆధ్వర్యం లో నిర్వహించారు. మేకల సంత రూ. 46.26 లక్షలు, రోజువారి సంత రూ. 9.02 లక్షలు, వారాంతపు సంత రూ. 12.31 లక్షలు, దాఖల చిట్టి రూ. 20 వేలకు శంషేర్ ఖాన్, ప్రీతం రెడ్డి, జగన్మోహన్ రావు కాంట్రాక్టర్లు దక్కించుకున్నట్లు కమిషనర్ తెలిపారు.

## తహసీల్దార్ ను సన్మానించిన మీసేవ,ఆన్లైన్ నిర్వాహకులు

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ నూతన తహసీ ల్దార్ సురేష్ ను మంగళ వారం మండలంలోని మీసేవ, ఆన్లైన్ నిర్వాహకులు శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ మీసేవ ఆన్లైన్ సెంటర్ నిర్వాహకులు వివిధ రకాల ధ్రువపత్రాల జారీలో జాప్యం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మీసేవ, ఆన్లైన్ నిర్వాహకులు సత్యనారాయణ రెడ్డి, సుబ్బు,రాజు, సాయిలు,వాజిత్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ సంపదను అదాని, అంబానీలకు దోచిపెడుతున్న బీజేపి

**సూర్య మాక్లూర్**



దేశ సంపదను అదానీ,అంబానీలకు ప్రధాని మోదీ,అమీత్ షా దోచి పెడుతున్నారని కాంగ్రెస్ నాయకులు విమర్శించారు.మండల కేంద్రంలో గల ఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో జరిగిన జై బాపు,జై భీం,జై సంవిధాన్ సన్నాహక సమావేశానికి డీసీసీ వైస్ చైర్మన్ చంద్రు నాయక్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్మూర్ నియోజకవర్గ ఇంచార్జి ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం స్వాతంత్ర సమరయోధులను, రాజ్యాంగాన్ని, రాజ్యాంగ నిర్మాతలను అవమానిస్తోందని పేర్కొన్నారు.జై బాపు,జై భీం,జై సంవిదాన్ ఆశయాలకు తగ్గట్టుగానే మన రాష్ట్ర ప్రభుత్వం విధి,విధానాలను రూపొందిస్తుందన్నారు.రాష్ట్రంలో ఇప్పటికీ విప్లవాత్మక కార్యక్రమాలు చేపట్టిందన్నారు.బీసీ కులగణన,ఎస్సి వర్గీకరణ బిల్లుల ఆమోదం సామాజిక విప్లవం, నిరుద్యోగులకు గత 15 నెలల్లో 58,868 ఉద్యోగాలు కల్పించిందన్నారు.రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రతి గ్రామంలో సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ, సొసైటీలలో కాంగ్రెస్ నాయకులను గెలిపించు కుంటే అభివృద్ధిలో ఆర్మూర్ నియోజకవర్గం ముందంజలో ఉంటుందన్నారు.జై బాపు,జై భీమ్,జై సంవిదాన్ నినాదాన్ని క్షేత్ర స్థాయిలో బలంగా తీసుకెళ్ళాలని పార్టీ నేతలకు,శ్రేణులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పంచరెడ్డి చరణ్,మాజీ గ్రంథాలయ చైర్మెన్ చంద్ర మోహన్,డీసీసీబీ చైర్మన్ రమేష్ రెడ్డీ,మండల అధ్యక్షుడు రవి ప్రకాష్,గంగాధర్ గౌడ్,డేగ పోశేట్టి,ఏఎంసీ డైరెక్టర్ వెంకటేశ్వర్ రావు,విండో చైర్మన్లు అశోక్, శ్రీనివాస్ గౌడ్,రాజేశ్వర్,దయాకర్ రావు,యూత్ ప్రెసిడెంట్ వినోద్,మాజీ ఎంపీటీసీ భోజన్న,షబ్బీర్,భరత్,విఠల్,మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# ఒకే దేశం.. ఒకే ఎన్నికతో అభివృద్ధి..

**సూర్య- నవీపేట్:**



ఒకే దేశం.. ఒకే ఎన్నికతోనే దేశం అభివృద్ధి సాధిస్తుందని భారతీయ జనతా పార్టీ ఒకే దేశం ఒకే ఎన్నిక జిల్లా కన్వీనర్ కొండ ఆశన్న అన్నారు. బిజెపి మండల అధ్యక్షుడు ద్యాగ సరిన్ అధ్యక్షతన మంగళవారం ఎస్విఎస్ఆర్ ఫంక్షన్ హాల్ నందు వన్ నేషన్, వన్ ఎలక్షన్ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు కొండ ఆశన్న, రామచందర్ మాట్లాడుతూ.. జెమిలి ఎన్నికలు నేటి దేశ భవిష్యత్తు కోసం ఎంతో అవసరమని దేశంలో అనేకసార్లు ఎన్నికల సందర్భంగా ఖర్చవుతున్న సొమ్మును వృధా కాకుండా దేశ ప్రజలకు, పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఉపయోగపడే విధంగా ఉండాలన్నారు. ఈ విధానాన్ని అమలు చేసేందుకు ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న కృషికి ప్రతి ఒక్కరూ మద్దతు తెలుపాలని కోరారు. ఒకే దేశం, ఒకే ఎన్నిక అనే అంశాన్ని కార్యకర్తలు అంతా క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వంశీ మోహన్, కో కన్వీనర్ భూషణ్, బీజేవైఎం నాయకులు శ్రీకాంత్, రామకృష్ణ, నాగభూషణం, పుట్ట శ్రీనివాస్ గౌడ్, ప్రదీప్, రాము, రాజశేఖర్, భోజన్న ,సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ అర్ ఎస్ ప్రక్రియను వేగవంతం చేయాలి

### - జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



ఎల్.ఆర్.ఎస్. ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం కామారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో ఎల్.ఆర్.ఎస్. క్రింద చేపడుతున్న కార్యక్రమాలను కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, లే అవుట్ల క్రమబద్ధీకరణకు ఈ నెల 31 తో ముగిస్తున్నందున దరఖాస్తుదారులు త్వరితగతిన ఫీజు చెల్లించి 25 శాతం రిబెట్ పొందవచ్చని తెలిపారు. దరఖాస్తు దారులు సకాలంలో లే అవుట్ల క్రమబద్ధీకరణ చేయించుకోవాలని తెలిపారు. దరఖాస్తు దారులు రుసుము చెల్లించిన 48 గంటల్లోగానే ప్రొసీడింగ్స్ జారీచేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ సి.హెచ్. రాజేందర్ రెడ్డి, డిప్యూటీ ఈఈ వెనుగోపాల్, టౌన్ ప్లానింగ్ అధికారి గిరిధర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

**సూర్య- బిక్కనూర్**



ఆలయాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం అధిక నిధులు కేటాయిస్తుందని, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి చెప్పారు. మంగళవారం మండల కేంద్ర శివారులో దక్షిణ కాశీగా పిలవబడే శ్రీ సిద్ధిరామేశ్వర ఆలయ ప్రాంగణంలో 30 లక్షల నిధులతో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను పార్టీ నాయకులతో కలిసి కొబ్బరికాయ కొట్టి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ సహకారంతో నిధులు మంజూరయ్యాయని, భక్తుల తరపున షబ్బీర్ అలికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దయాకర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్, పార్టీ నాయకులు, ఆలయ అర్చకులు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## రాజంపేట తై బజార్ వేలం రూ. 2,80,000..

**సూర్య రాజంపేట**



రాజంపేట మండల కేంద్రంలో మంగళవారం జరిగిన తై బజార్ వేలం ప్రతిసారి కంటే అధిక ధర పలికింది. ఈసారి వేలంలో తై బజార్ రూ. 2,80,000 ధరకు విక్రయించబడింది. రాజంపేట గ్రామానికి చెందిన అఫ్సర్ అలీ ఈ వేలాన్ని దక్కించుకున్నారు. గత కొన్నేళ్లలో ఇంతటి భారీ ధర పలకడం ఇదే మొదటిసారి కావడంతో ఇది ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మొత్తం 12 మంది వేలంలో పాల్గొనగా, ముగింపు దశలో తీవ్ర పోటీ నెలకొంది. చివరకు అఫ్సర్ అలీ అత్యధిక ధర పలికి విజయం సాధించారు. వేలం ప్రక్రియ పూర్తయ్యాక, గ్రామ కార్యదర్శి అశోక్ మాట్లాడుతూ, "ఇంతటి భారీ ధర పలకడం రైతులకు, వ్యాపారులకు మంచి పరిణామం. వ్యవసాయ ఉత్పత్తులకు మంచి మార్కెట్ లభిస్తున్న సంకేతం" అని అభిప్రాయపడ్డారు. అఫ్సర్ అలీ మాట్లాడుతూ, "ఈ వేలంలో విజయం సాధించడం ఆనందంగా ఉంది. తై బజార్ వ్యాపారంలో మంచి లాభాలు ఆశిస్తున్నాను" అని తెలిపారు. గ్రామ ప్రజలు, వ్యాపారస్తులు, స్థానిక అధికారులు ఈ వేలానికి సాక్షులుగా నిలిచారు. వేలం ప్రక్రియ సజావుగా సాగేందుకు సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## రాజంపేట పీహెచ్‌సీ పరిధిలో ఆరోగ్య మహిళా కార్యక్రమం

**సూర్య రాజంపేట**



రాజంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) పరిధిలో ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ విజయ మహాలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ సిబ్బందితో పాటు సుమారు 65 మంది మహిళలు పాల్గొన్నారు. మహిళలు తమ అనారోగ్య సమస్యలను వివరించగా, డాక్టర్ విజయ మహాలక్ష్మి వారు అవసరమైన రక్తపరీక్షలు చేయించి, 39 మంది మహిళలకు ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ సంగీత, సూపర్వైజర్ మంజూర్, ల్యాబ్ టెక్నీషియన్ సంతోష్, ఏఎన్ఎమ్‌లు జ్యోతి, చంద్రకళ, రజిత, యాదమ్మ, చందబీబీ, శ్రీలత, నాగలక్ష్మి పాల్గొన్నారు. అలాగే, ఆశా కార్యకర్తలు కూడా ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని, గ్రామస్థులకు ఆరోగ్యంపై అవగాహన కల్పించారు.డాక్టర్ విజయ మహాలక్ష్మి మాట్లాడుతూ, "సమాజంలో మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుంది. కాబట్టి, ప్రతి మహిళ తప్పనిసరిగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి" అని సూచించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు తమ ఆరోగ్యంపై పరీక్షలు నిర్వహించినందుకు డాక్టర్ విజయ మహాలక్ష్మి పీహెచ్‌సీ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## హిందీ కార్యశాల పోస్టర్ ఆవిష్కరణ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె విజయ్ కుమార్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల,కామారెడ్డిలో సమావేశ మందిరంలో బుధ వారం రోజున 'హిందీ భాష ఔర్ రోజ్ గార్' అనే అంశం పై నిర్వహించనున్న ఒక రోజు వర్క్‌షాప్ పోస్టర్ ను కళాశాల ప్రిన్సిపాల్ డా. కె విజయ్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే.విజయ్ కుమార్ మాట్లాడుతూ విశ్వవ్యాప్తి చెందిన హిందీ భాష పై కార్యాశాల నిర్వహించటం సంతోషకర విషయమని,ఈ వర్క్ షాప్ ద్వారా విద్యార్థులు హిందీ లోని ఉపాధి అవకాశాలు గురించి తెలుసుకుంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. కె. కిష్టయ్య, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ పి. విశ్వప్రసాద్ వర్క్ షాప్ కన్వీనర్ , హిందీ విభాగధిపతి డాక్టర్ జి.శ్రీనివాస రావు, అదనపు పరీక్షల నియంత్రణ అధికారి ఎన్. రాములు,గణిత అధ్యాపకులు ఏ. రాజేందర్, కే.శ్రీనివాస్, సత్యం, డాక్టర్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## నేడే ఎల్లారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

### - ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ.

**సూర్యఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పట్టణలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నేడు జాబ్ మేళా నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మినారాయణ మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.కళాశాల టీఎస్ కేసి,రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహిం చబడే ఈ జాబ్ మేళా లో ఎంఎస్ఎన్ ఫార్మా కంపెనీలో జూనియర్ ట్రైనీ ఉద్యోగాలకు ఎంపిక జరుగుతుందని కెమిస్ట్రీని ఒక ఆప్షనల్ సబ్జెక్టుగా చదివి 2021, 2022, 2023, 2024 లలో బిఎస్సీ పూర్తి చేసుకున్న విద్యార్థులు ఈ ఉద్యోగాలకు అర్హులని, ప్రస్తుతం బీఎస్సీ తృతీయ సంవ త్సరం విద్యార్థులు కూడా హాజరు కావచ్చని తెలిపారు. అసక్తి,అర్హత కల విద్యార్థులు ఈనెల 26న ఉదయం 10 గంటలకు ఎల్లారెడ్డి లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో హాజరై,ఈ అవకాశాన్ని ఎల్లారెడ్డి ప్రాంత సైన్స్ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఎయిడ్స్ పై అవగాహన

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డిప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల కామారెడ్డిలో నాలుగో రోజు ఎన్ఎస్ఎస్ ఒకటి, రెండు, మూడు యూనిట్ల ఆధ్వర్యంలో బొటానికల్ గార్డెన్ ను శుభ్రపరచడం జరిగింది. ఈ సందర్భంగా లింక్ వర్కర్ స్కీం ఉమ్మడి నిజామాబాద్ మరియు కామారెడ్డి జిల్లాల విభాగం తరపున హాజరైన జిల్లా రిసోర్స్ పర్సన్ జి సుధాకర్ వాలంటీర్లకు ఎయిడ్స్ పై అవగాహన కల్పించారు. ఎయిడ్స్ తగ్గింది, అంతేగాని పూర్తిగా నిర్మూలించబడలేదని, నిర్మూలించుటకు గాను వాలంటీర్లు అందరూ తమ వంతుగా వారి వారి గ్రామాల్లో ఎయిడ్స్ పై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ చైర్మన్ మరియు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయకుమార్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కే కిష్టయ్య, ఐక్యూఏసి కోఆర్డినేటర్ అంకం జయప్రకాష్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ పి రాజ గంభీర్ రావు , డాక్టర్ జి చంద్రశేఖర్ గౌడ్,, డాక్టర్ బి శారద, వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మదన్ మోహన్ చొరవతో అజామాబాదులో సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా

**సూర్య ఎల్లారెడ్డి**



ఎమ్మెల్యే మదన్ మోహన్ గారి ప్రత్యేక శ్రద్ధతో ఎన్ ఆర్ జి ఎస్ సీసీ రోడ్డు నిర్మాణ పనులు మంగళ వారం ప్రారంభమయ్యాయి. 5 లక్షలతో గ్రామ ప్రజల సౌకర్యార్థం ఈ పనులు చేపట్టడం జరిగిందని, త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కురుమ సాయిబాబా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి నాగం గోపికృష్ణ కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు గణేష్ నాయక్ , కాంగ్రెస్ పార్టీ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ నగేష్ నాయక్ అజామాబాదు గ్రామ అధ్యక్షులు పండరి ఉపాధ్యక్షులు జీవన్ , సీనియర్ నాయకులు అజార్ , చందు , గ్రామ సీనియర్ నాయకులు గ్రామ ప్రముఖులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు పాల్గొని ఎమ్మెల్యే మదన్మోహన్ రావు కు కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా వీరభద్ర స్వామి ఆలయం ముందు ఏర్పాటు చేసిన అగ్నిగుండంలో హర హర మహాదేవ అంటూ నడిచిన భక్తులు

## - ఆలయ పూజారి శేఖర్ అప్ప

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మండలంలోని మీసన్ పల్లి గ్రామం లో మంగళవారం భద్రకాళి సమేత వీరభద్ర స్వామి 23వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయ పూజారి శేఖర్ అప్ప ఆధ్వర్యంలో సోమవారం రోజున రాత్రి 9-15 నుండి శ్రీ వీరభద్ర భద్రకాళి పూజకార్యక్రమాలు కొనసాగించారు. తదనంతరం మంగళవారము తెల్లవారుజామున ఉదయం 6:45 నిమిషాలకు ధ్వజారోహనము, దక్షయజ్ఞము పూజా





కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ పూజారి శేఖరప్ప అగ్నిగుండము ఏర్పాటు చెయ్యగా చేసి. భక్తులు, మీసంపల్లి గ్రామస్తులు భక్తులు అగ్నిగుండాల నుండి వీరభద్రుని తలుచుకుంటూ హర హర మహాదేవ అంటూ తలుచుకుంటూ అగ్నిగుండంలో ఇటువంటి అటు నడుచుకుంటూ వెళ్లారు. అనంతరం ఆలయ పూజారి శేఖరప్ప మాట్లాడుతూ భక్తులు తమ కోరికలతో అగ్నిగుండంలో నడుచుకుంటూ వెళితే తాము అనుకున్న పనులన్నీ నిర్విఘ్నంగా జరుగుతాయి అని ప్రగాఢ విశ్వాసం అగ్నిగుండాల్లో నుండి నడిచిన వారికి దైవిక శక్తి అడ్డుగా ఉంటుందని ఆయన అన్నారు భూతపేత పిశాచ భయం ఉండదని ఈ సందర్భంగా ఆయన తెలిపారు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ వీరభద్రస్వామి భద్రకాళి దేవతల ఆశీస్సులు పొందారు.



# అత్తింటి వేధింపులు భరించలేక వివాహిత ఆత్మహత్య

**సూర్య,లింగంపేట్**

అతింటి వారి వేధింపులు భరించలేక వివాహిత ఆత్మహత్య చెసుకున్న ఘటన ఐలాపూర్ లో చోటు చేసుకుంది.లింగంపేట ఏ ఎస్సై ప్రకాష్ తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. లింగంపేట్ మండలంలోని కోర్పోల్ గ్రామానికి చెందిన సులోచన 30 అనే వివాహిత ఇంట్లో ఎవరు లేని సమయంలో ఆత్మహత్యకు పాల్పడిం దన్నారు.ఐలాపూర్ గ్రామానికి చెందిన బిక్కల బాలయ్య కుమార్తె సులోచనను కోర్పోల్ గ్రామా నికి చెందిన పోచయ్య కుమారుడు కుమార్ కు ఇచ్చి 2018 సంవత్సరంలో వివాహం జరిపించా మన్నారు.పెళ్లి సమయంలో రెండున్నర తులాల బంగారం,రెండు లక్షల రూపాయల నగదు వరకట్నం ఇచ్చామన్నారు.పెళ్లయిన నాలుగు సంవత్సరాలు వారి వైవాహిక జీవితం సాఫీగా సాగిందన్నారు.బ్రతుకుతెరువు నిమిత్తం హైదరా బాద్ లో పనిచేసుకుంటూ జీవిస్తుండగా అప్పుడ ప్పుడు కోర్పుల్ గ్రామానికి వచ్చినప్పుడల్లా అత్తింటివారు వేధించేవారన్నారు.ఇట్టి విషయంలో గ్రామంలో పంచాయతీ ఏర్పాటు చేసి మందలిం చగా ఇకనుంచి నీ కూతురును మంచిగా చూసు కుంటామని హామీ ఇచ్చారన్నారు.మళ్లీ వారి వేధింపులు భరించలేక ఐలాపూర్ గ్రామానికి నా కూతురు వచ్చిందని పేర్కొన్నారు.ఇట్టి బాధలు భరించలేక నా కూతురు ఈనెల 24 న ఇంట్లో ఎవరు లేని సమయంలో ఐలాపూర్ గ్రామంలో చీరతో ఉరివేసుకొని మృతి చెందిందన్నారు.నా కూతురు మృతికి వేధింపులే కారణమని నా కూతురు మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని బిక్కల బాలయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు పారంభించమన్నారు. మృతురాలికి కుమారుడు అభినయ్,కూతురు దీక్షిత్ ఉన్నారు.



## సాటాపూర్ తై బజార్ వేలంపాట 9లక్షల 43 వేలు

**సూర్య రెంజల్**

మండలంలోని సాటాపూర్ తై బజార్ వేలం పాటను నిర్వహించగా తొమ్మిది లక్షల 43 వేలకు దక్కించుకున్నట్లు పంచాయతీ కార్యదర్శి మహబూబ్ అలీ తెలిపారు. మంగళవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో సంతకు తై బజార్ కు వేలంపాట ను నిర్వహించగా నీలా గ్రామానికి చెందిన మొహీను ద్దీన్ 9,43 వేల రూపాయలకు దక్కించుకున్నట్లు కార్యదర్శి తెలిపారు. సంతలో నిర్వహించే లావాదేవీలపై టాక్సువసూలు చేయటం, వ్యాపారులకు సౌకర్యాలు కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యాలయ సిబ్బంది, వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనం నడిపిన ఒకరికి జైలు శిక్ష.. నలుగురికి జరిమానా..

**సూర్య - నవీపేట్:**

మండల కేంద్రంలో గత రెండు రోజుల క్రితం పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో భాగంగా నవీపేట్ గ్రామానికి చెందిన విజయ్ కుమార్ (37) మద్యం సేవించిన వాహనం నడిపినందుకు మంగళవారం కోర్టులో హాజరుపరచగా స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ స్టేట్ మెజిస్ట్రేట్ అయిన నూర్జహాన్ బేగం జైలు శిక్ష విధించడం జరిగిందని అలాగే నలుగురికి 2 వేల చొప్పున జరిమానా కూడా విధించినట్లు ఎస్ఐ వినయ్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై వినయ్ కుమార్ మాట్లాడుతూ.. తాగి వాహనాలు నడపడం చట్టరీత్య నేరమని తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని మైనర్ పిల్లలు వాహనాలు నడుపుతూ దొరికితే సంబంధిత వాహన యజమానిపై కేసులు నమోదు చేసి వాహనాన్ని సీజ్ చేస్తామని తెలిపారు.




## ఎంపీ నిధుల మంజూరు...!!!

**సూర్య బాల్కొండ / ముప్కల్**



ముప్కాల్,వేంపల్లి గ్రామాలకు ఎంపీ లాడ్స్ నిధులు మంజూరైనట్లు బీజేపీ మండల అధ్యక్షుడు గడ్డం సంతోష్ రెడ్డి మంగళవారం రోజు తెలిపారు. ఈ సందర్భంగా మంజూరైన అట్టి నిధుల ప్రొసీడింగ్ కాపీలను లబ్ధిదారులకు అందజేశారు. ముప్కాల్ మండల కేంద్రంలోని ధూల గుట్ట దగ్గర నూతనంగా నిర్మిస్తున్న 'శుక్రవారం గుడి' అమ్మవారి ఆలయం అదనపు గది నిర్మాణనికి రూ.4 లక్షలు, వేంపల్లిలో ఎస్సి కమ్యూనిటీ హాల్ నిర్మాణనికి రూ.3.5 లక్షలు మంజూరు కావడం జరిగిందన్నారు. నిధులు మంజూరు చేసిన జిల్లా ఎంపీ ధర్మపురి అరవింద్ కు లబ్ధిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం అధ్యక్షులు చిల్క దినేష్, మ్యాక నర్సయ్య, సాగర్, గోపినాథ్, విక్రమ్, బద్దం హన్మాండ్లు, నవీన్, గైని శ్రీనివాస్, లోక రాములు, కింగ్స్ గంగాధర్, కంచు గంగాధర్, కంచు విజయ్, బొట్ల చిన్న రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ..

**సూర్య- నవీపేట్**



మండలంలో గల నాళేశ్వర్ గ్రామానికి చెందిన బుర్ర రాములు కు సంబంధించి ఆసుపత్రి బిల్లులను ఎమ్మెల్సీ కవిత కార్యాల యంలో అప్లై చేయగా మంగళ వారం ఎమ్మెల్సీ కవిత ఆదేశాల మేరకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం బినోల అధ్యక్షుడు మగ్గరి హన్మండ్లు లబ్ధిదారునికి చెక్కును అందజేశాడు. ఈ సందర్భంగా లబ్ధి పొందిన బుర్ర రాములు కుటుంబ సభ్యులు కవితకు ధన్యవాదాలు తెలుపుకున్నారు.

## పంపులు మరమ్మత్తుతో పంటలకు సాగునీరు

**సూర్య రెంజల్**



మండలంలోని కందకుర్తి లిఫ్ట్ పంపులు మోటార్లు పాడవడంతో సాగునీరు అందక పంటలు నష్టపో వడం జరుగుతుందని ఉద్దేశంతో ముందస్తుగా బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి దృష్టికి స్థానిక కాంగ్రెస్ నాయకులు రైతులు విషయాన్ని తెలపడంతో, స్పందించిన ఎమ్మెల్యే స్థానిక కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్ కు ఆదేశాలు జారీ చేయడంతో పంపు మరమత్తులను చేపట్టినట్లు కాంగ్రెస్ కిషన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎంఎల్ రాజు తెలిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, పంటలు నష్టపోకుండా ఉండేందుకై కాంగ్రెస్ ప్రభుత్వం, బోధన్ ఎమ్మెల్యే కృషి చేయడం జరిగిందని రైతులు కృతజ్ఞతలను తెలిపారు.

## ఉపాధి హామీ పనులు పరిశీలించిన ఎంపీడీవో

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని వివిధ గ్రామాల్లో చేపడుతున్న ఉపాధి హామీ పనులను మంగళవారం ఎంపీడీవో నరేష్ పరిశీలించారు. మండలంలోని బానాపూర్, బాయంపల్లి,బోనాల్, గ్రామాల్లో ఉపాధి కూలీలు చేపడుతున్న పనులను సందర్శించి పర్యవేక్షించారు. కూలీలతో మాట్లాడుతూ వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా నర్సరీని పరిశీలించి మొక్కలు వాడిపోకుండా జాగ్రత్తలు తీసుకుంటూ ఉదయం,సాయంత్రం పూట మొక్కలకు నీరు పెట్టాలన్నారు.వీరి వెంట వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, గ్రామపంచాయతీ సిబ్బంది,నర్సరీ నిర్వాహకులు ఉన్నారు.

## ఇందూర్ తిరుమలలో స్వామి వారికి - మహా పూర్ణ వృతి

**సూర్య - మోపాల్,**



నిజామాబాద్ జిల్లా మోపాల్ మండల్, నర్సింగ్ పల్లి లోని ఇందూర్ తిరుమల ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం స్వామివారికి మహా పూర్ణ వృతి,శ్రీ చక్రా స్నానం, సాయంత్రం, హంస వాహన సేవ,పుష్ప యజ్ఞం, కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు మంగళహారతులతో అవ్వనించారు. ఈ కార్యక్రమం లో దిల్ రాజ్, దంపతులు నృత్యం చేశారు. దేవనాథ్ జీయర్ స్వామి, గంగోత్రి రామానుజ స్వామి, హాజరై కార్యక్రమాలు నిర్వహించారు.

## బస్సాపూర్ పాఠశాలలో సెల్ఫ్ గవర్నమెంట్ డే

**సూర్య బాల్కొండ**



బాల్కొండ మండలం బస్సాపూర్ ప్రాథమిక పాఠశాలలో స్వయం పాలన దినోత్సవం నిర్వహించారు ఈరోజు విద్యార్థులే ఉపాధ్యాయు లుగా విధులను నిర్వహించారు .విద్యార్థులందరూ తరగతి వారిగా విధులను నిర్వహించారు ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ,భవిష్యత్తులో ఉన్నత స్థానాలను చేరుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బోయడ నర్సయ్య, సాయన్న, రమాదేవి, తిరుపతి పాల్గొన్నారు.

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం

**సూర్య బాల్కొండ**



బాల్కొండ మండలం కిసాన్ నగర్ లోని లైన్స్ భవనంలో మంగళవారం బాల్కొండ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. నిజామాబాద్ లైన్స్ కంటి ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ ప్రవళిక పరీక్షలు నిర్వహించి మోతిబిందు ఉన్న వారిని శస్త్ర చికిత్సల కోసం ఆర్మూర్ ఆసుపత్రికి తరలించారు. లైన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ చాకు లింగం, బాల్కొండ లైన్స్ క్లబ్ అధ్యక్షుడు దినేష్ పటేల్, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# భద్రకాళి వీరభద్ర స్వామి ఘనంగా 23వ వార్షికోత్సవమ్

## - ప్రత్యేక పూజలలో పాల్గొన మహిళా భక్తులు

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మండలంలోని మీసంపల్లి మీసాన్ పల్లి గ్రామం లో మంగళవారం భద్రకాళి సమేత వీరభద్ర స్వామి 23వ వార్షికోత్సవాన్ని స్థానిక పూజారి శేఖర్ అప్ప ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు సోమవారం రోజున రాత్రి 9-15 నుండి శ్రీ వీరభద్ర భద్రకాళి పూజకార్యక్రమము కొనసాగించారు తదనంతరం మంగళవారము తెల్లవారుజామున ఉదయం ఆరు గంటల 45 నిమిషాలకు వీరభద్రుని ఆలయ ధ్వజారోహనము,అనంతరం



దక్షయజ్ఞము,జరిపారు అగ్నిగుండము ఏర్పాటు చేసి ఆలయ పూజారి శేఖర్ ఆధ్వర్యంలో

మీసంపల్లి గ్రామస్తులు భక్తులు అగ్నిగుండాల నుండి వీరభద్రుని తలుచుకుంటూ నడుచుకుంటూ వెళ్లారు అనంతరం 12-15 ని?ల వరకు శ్రీ వీరభద్రస్వామి కి ఏకాదశ రుద్రాభిషేకము, పుష్పార్చన, బిల్వార్చన, మంగళ హారతి, మంత్రపుష్పము, తో పూజలు జరిపారు అనంతరం భక్తులకు తీర్ధప్రసాదము, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేస శ్రీ వీరభద్రస్వామి భద్రకాళి దేవతల ఆశీస్సులు పొందారు



# గ్రామాల్లో పారిశుద్ధ్యం లోపించకుండా చర్యలు చేపట్టాలి

## - ఎంపిఓ మలహరి

**సూర్య,లింగంపేట్**

మండలంలోని వివిధ గ్రామాల్లో పారిశుధ్యం లోపించకుండా పంచాయతీ కార్యదర్శులు చర్యలు చేపట్టాలని ఎంపీఓ మలహరి అన్నారు. మంగళవారం లింగంపేట్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికులు కొత్వాల్ గల్లిలో తొలగిస్తున్న మురికి కాలువ పనులు పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మురికి కాలువలను ఎప్పటి కప్పుడు తొలగిస్తూ బ్లీచింగ్ పౌడర్ చల్లాలన్నారు. గ్రామంలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని ఈవో కు సూచించారు.అనంతరం లింగంపల్లి ఖుర్దు అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి విద్యార్థులకు పరిశుభ్రమైన భోజనం అందించాలని అంగన్వాడి టీచర్ కు సూచించారు.అంగన్వాడి కేంద్రంలోని పిల్లలకు బోధించే చార్ట్ లను పరిశీలించారు.వీరి వెంట ఈవో శ్రవణ్ కుమార్, గ్రామపంచాయతీ సిబ్బంది బట్టు సాయిలు, నాగరాజు,మునీర్,ఆజాం కార్మికులు ఉన్నారు.

# వణుకు పుట్టిస్తున్న చిరుత పులి

## - డప్పు, టపాకాయల శబ్దంతో పులి రాకుండా జాగ్రత్త పడుతున్న గ్రామస్తులు..

**సూర్య- నవీపేట్:**

కమలాపూర్ గ్రామంలో సోమవారం చీమల గుట్టకు ఉపాధి హామీ పని చేస్తున్న కూలీలకు చిరుత పులి కనిపించగా భయాందోళనకు గురై పనిచేయకుండా వెనుదిరిగిన విషయం తెలిసింది. మంగళవారం సాయంత్రం చీమల గుట్ట కింద పొలం పక్కన గల గేదెలపై దాడి చేయడానికి వచ్చిన చిరుతను చూసి భార్య భర్తలు కేకలు వేయడంతో చిరుత పారిపోయినట్టు తెలిపారు. చిరుత మళ్లీ ఎక్కడ దాడి చేస్తుందో అన్న భయంతో డప్పు, టపాకాయలతో శబ్దం చేస్తూ చిరుత పులిని భయపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. రెండు రోజుల నుంచి గుట్ట పక్క నుంచి ప్రయాణం సాగించి రెండు మూడు గ్రామాలకు చెందిన ప్రజలు పులి సంచరిస్తుందన్న భయాందోళనతో ప్రయాణం సాగించేందుకు భయపడుతున్నారు. అటవీశాఖ అధికారులు అటు వైపు కన్నెత్తి చూడకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. చిరుత దాడి చేస్తేనే పట్టించుకుంటారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# త్రాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలి

## - డిఎల్పిఓ నాగరాజు

**సూర్య రెంజల్**

వేసవికాలం సమీపించిన సందర్భంలో గ్రామాలలో త్రాగునీటి ఇత్తడి లేకుండా చర్యలు చేపట్టాలని డీఎల్పీవో నాగరాజు సూచించారు. మంగళవారం రెంజల్ మండలంలోని కందకుర్తి, నీలా, సాటాపూర్, పేపర్ మిల్, గ్రామాలలో ఆయన పర్యటన చేపట్టారు. వేసవికాలంలో త్రాగునీటి ఎద్దడి లేకుండా ఎప్పటికప్పుడు చర్యలను చేపట్టాలని పంచాయతీ కార్యదర్శులకు సూచిం చారు. గ్రామపంచాయతీ కి సంబంధించిన టాక్స్ లను పూర్తిస్థాయిలో వసూలు చేయాలని, పలు అభివృద్ధి పనులు చేపట్టేందుకు నిధులను సమకూర్చుకోవాలన్నారు. ఆయన వెంట ఎంపీఓ రఫీ అహ్మద్, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది ఉన్నారు.

# దేశాయిపేట్ సహకార సంఘం ఉపాధ్యక్షుడు అంబర్ సింగ్ గుండెపోటుతో మృతి.

**సూర్య- బాన్సువాడ**



బాన్సువాడ మండలంలోని దేశాయిపేట్ సహకార సంఘం ఉపాధ్యక్షుడు కేతావత్ అంబర్ సింగ్ రాథోడ్ మంగళవారం గుండెపోటుతో మృతి చెందారు. మండలంలోని పోచారం తాండ కు చెందిన అంబర్ సింగ్ స్నేహశీలిగా పేరుగాంచారు. అందరితో కలుపుగోలుగా ఉండే అంబర్ సింగ్ అకస్మితంగా మరణించడం గ్రామస్తులను తీవ్రంగా కలిసి చేసింది. కాంగ్రెస్ నాయకులు ఉమ్మడి జిల్లాల మాజీ డిసిసిబి చైర్మన్, దేశాయిపేట సొసైటీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు..

# న్యాయవాది ఇజ్రాయిల్ హత్య దుర్మార్గమైన చర్య.

సూర్య -బాన్సువాడ.

హైదరాబాదులో న్యాయవాదిగా విధులు నిర్వహిస్తున్న ఇజ్రాయిల్ అనే న్యాయవాదిని యాదగిరి అనే దుండగుడు హత్య చేయడం దుర్మార్గపు చర్య అని బాన్సువాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణమూర్తి పేర్కొన్నారు. మంగళవారం బాన్సువాడ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయవాదులు తమ విధులను బహిష్కరించి నిరసన తెలియజేశారు. ఇటీవల కాలంలో న్యాయవాదులపై దాడులు జరుగుతున్నాయని, ఈ దాడులపై ప్రతి ఒక్కరు స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. న్యాయం కోసం పోరాడే న్యాయవాదులపై దాడులను అతి హేయమైన చర్యగా ఆయన అభివర్ణించారు. ఈ కార్యక్రమంలోన్యాయవాదులు లక్ష్మారెడ్డి, రమాకాంత్, మోహన్ రెడ్డి,రామ్ రెడ్డి, మొగులయ్య, అమీద్, అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యభట్ట విద్యార్థులు నవోదయ కు ఎంపిక

**బిచ్కుంద సూర్య**




బిచ్కుంద మండల కేంద్రంలోని ఆర్యభట్ట పాఠశాల నుండి నలుగురు విద్యార్థులు నవోదయకు ఎంపిక అయినట్లు పాఠశాల ప్రిన్సిపల్ అశోక్ తెలిపారు. పాఠశాలకు చెందిన ప్రతిక్ష, హర్షవర్ధన్, అశ్వత్ సేన్, ఆరాధ్య నవోదయ పరీక్షలు రాసి ఉత్తీర్ణత సాధించడం పట్ల పాఠశాల సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తున్నారు. నవోదయ కు ఎంపిక ఇవ్వడం పట్ల ఉపాధ్యాయులు, తల్లితండ్రులు, తోటి విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు.

# వ్యవసాయ యాంత్రికరణ దరఖాస్తుల ఆహ్వానం

**సూర్య వేల్పూర్**

వ్యవసాయ యాంత్రీకరణ పరికరాల కొరకై ప్రభుత్వం 2024 25 ఆర్థిక సంవత్సరానికి గాను నియోజకవర్గానికి 25 లక్షల 20వేల రూపాయలు మంజూరైనట్టు వ్యవసాయా విస్తీర్ణ అధికారి తెలిపారు. దీని గాను మహిళా రైతులే అర్హులని దరఖాస్తులను ఈనెల 24 నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. 50% సబ్సిడీ ఉంటుందని తెలిపారు. దరఖాస్తు చేసుకొనుటకు ఆధార్ కార్డు జిరాక్స్, మహిళా పట్టాదార్ పాస్ పుస్తకం జిరాక్స్, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, ట్రాక్టర్ సంబంధించిన పనిముట్ల కోసం ఆర్సీ జిరాక్స్, బ్యాంకు ఖాతా జిరాక్స్ తీసుకొని సంబంధిత వ్యవసాయ విస్తీర్ణ అధికారి దగ్గర దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతుల వినియోగించుకోవాలని తెలిపారు.



# ఎల్లారెడ్డిలో ఘనంగా మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ జన్మదిన వేడుకలు.

**సూర్య ఎల్లారెడ్డి.**

ఎల్లారెడ్డి నియోజక మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ జన్మదిన సందర్భంగా వేడుకలను మంగళవారం బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలోఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి ఒకరికొకరు పంచి పెట్టుకున్నారు, అనంతరం టపాకాయలు కాల్చారు ఈ సందర్భంగా బారాస నాయకులు మాట్లాడుతూ ఎల్లారెడ్డి అభివృద్ధికి మాజీ ఎమ్మెల్యే జాజల సురేందర్ ఎంతో కృషి చేశారని అన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జలంధర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఆదిమూలం సతీష్ కుమార్. సొసైటీ చైర్మన్ నర్సింలు, డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రాము, ఎరుకల సాయిలు, మాజీ సర్పంచ్ రఘువీర్ గౌడ్, నాయకులు నాగం రాజయ్య, దయాకర్, మల్లారెడ్డి ,గంగారెడ్డి, బబ్లు, మనోజ్, రవి భూపాల్, ఆదిత్య, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు

# మహిళ అదృశ్యం

## - కేసు నమోదు దర్యాప్తు చేస్తున్న పోలీసులు

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండల కేంద్రంలో గత మూడు సంవత్సరాలుగా మెస్త్రీ పని చేసుకుంటూ జీవిస్తున్న ఆశీర్వాదం గత రెండు నెలల క్రితం పని మీద చెన్నై వెళ్లి అప్పుడప్పుడు ఇంటికి వస్తూ వెళ్తున్నాడు ఈ నెల తేదీ 19వ ఆశీర్వాదం తన భార్య అయిన రాజేశ్వర్ కి ఫోన్ చేయగా బిజీ రావడంతో ఎందుకు బిజీ వస్తుందంటూ మందలించినాడు తేదీ 20వ తారీకు నాడు ఇంటికి వచ్చి చూడగా ఎల్లారెడ్డి నందు తన ఇంట్లో తన భార్య కనిపించలేదు ఇట్టి విషయమై ఇంటి ఓనర్ ఉండదుగా ఆమె ఎక్కడికో చెప్పకుండా వెళ్ళిపోయింది అని తెలపడంతో ఇట్టి విషయమే ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ నందు ఆశీర్వాదం ఫిర్యాదు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు

# దోమకొండ. ఐసిడిఎస్. ప్రాజెక్ట్ ఆఫీస్ ముందు అంగన్వాడీల ధర్నా.

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

అంగన్వాడీలను నిర్వీర్యం చేసే పీఎం శ్రీ. ఫ్రీ ప్రైమరీ సెక్షన్స్ నిర్వహించవద్దని దోమకొండ ఐసిడిఎస్ ప్రాజెక్టులో 12 గ్రామాలలో అమలు చేయుటకు అధికారులు ఉత్సాహం చూపించడం సరైనది కాదని అంగన్వాడీలు డిమాండ్ చేశారు. మంగళవారం రోజున ఈ సమావేశంలో పాల్గొన్న అంగన్వాడీ యూనియన్. సిఐటియు. కామారెడ్డి జిల్లా గౌరవ అధ్యక్షులు. సురేష్ అన్న ఐసిడిఎస్. అధికారులకు విజ్ఞప్తి చేశారు. నూతన విద్యా విధానం వలన ఐసిడిఎస్ పూర్తిగా నిర్వీర్యం అయ్యే ప్రమాదం ఉందని దీనివలన. గ్రామీణ స్థాయిలోని. గర్భిణి. బాలింతల కు. మరియు. జీరో టు ఐదు సంవత్సరాల పిల్లలకు దీనివల్ల నష్టం కలుగుతాదని. అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ ఉద్యోగులకే ఎస్సారు బెట్టే ప్రమాదం ఈ సందర్భంగా సురేష్ అన్న హెచ్చరించారు. కేంద్ర. రాష్ట్ర. ప్రభుత్వాలు. నూతన విద్యా విధానాన్ని అమలు చేయకుండా. ఇప్పుడున్న పాత పద్ధతిలో కొనసాగించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. అదే నియెడల అంగన్వాడి టీచర్స్ మినీ టీచర్స్ హెల్పర్స్ చేసే దశల వారి పోరాటానికి సిఐటియు. పూర్తిగా మద్దతు తెలుపుతూ వెందంటూ ఉంటూ దశల వారి పోరాటం చేయవలసి వస్తుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఈ సందర్భంగా సురేష్ అన్న హెచ్చరించారు.

# డిగ్రీ కళాశాలలో ఎయిడ్స్ పై అవగాహన సదస్సు

**సూర్య బిచ్కుంద**

కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశా ల అటానమస్ లో తెలంగాణ యూనివర్సిటీ ఆదేశాల మేరకు ప్రిన్సిపాల్ K. అశోక్ అధ్యక్షతన ఎన్ఎస్ఎస్ యూనిట్ ఒకటి మరియు రెండు ప్రోగ్రాం ఆఫీసర్స్ అవగాహన సదస్సును ఈరోజు నిర్వహించారు. కార్యక్రమంలో తెలంగాణ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఎయిడ్స్ అంటువ్యాధి కాదని, మన రాష్ట్రంలో సుమారు 1,50,000 మంది ఎయిడ్స్ వ్యాధి బారిన పడ్డారని, ఎక్కువగా 15 నుండి 25 సంవత్సరాల వయసుగల వారు ఉన్నారని అన్నారు. అనంతరం రిసోర్స్ పర్సన్ డాక్టర్ ప్రసన్న రాణి మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి పై అవగాహనన కల్పించి, గ్రామాలలో చైతన్య పరచాలని వాలంటీర్స్ ని సూచించారు.